క్లుప్తంగా

'పది' విద్యార్థులకు ప్రభుత్వం భరోసా


జల్లిపల్లిలో బడికి రావాలని ఫెయిలైన విద్యార్థినికి చెబుతున్న సీఆర్పీలు, ఉపాధ్యాయులు

కూడేరు: 2022–23 విద్యా సంవత్సరంలో పది ఫెయిలైన విద్యార్థులకు ప్రభుత్వం రెగ్యులర్ విద్యార్థులతో కలిసి విద్యాభ్యాసం పొందేందుకు అవకాశం కల్పించిందని మండల విద్యాధికారి చంద్రశేఖర్ శనివారం తెలిపారు. ఫెయిలైన విద్యార్థులు విద్యకు దూరం కాకూడదన్న ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. రెగ్యులర్ విద్యార్థులతో పాటు ఈ విద్యార్థులకు మధ్యాహ్న భోజన వసతి కల్పిస్తామన్నారు. ఉత్తీర్ణత సాధిస్తే సప్లిమెంటరీ కాకుండా రెగ్యులర్ కింద సర్టిఫికెట్ ఇచ్చేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ఇలాంటి అవకాశం ఇతర రాష్ట్రాల్లో ఎక్కడా లేదన్నారు. ఫెయిలైనన విద్యార్థులంతా మళ్లీ బడికి వచ్చి బాగా చదివి ఉత్తీర్ణ సాధించి ఉన్నత చదువులు అభ్యసించాలని ఎంఈఓ సూచించారు.

అంజన్నకు ప్రత్యేక పూజలు


అలంకరణలో నేమకల్లు ఆంజనేయస్వామి

బొమ్మనహాళ్: మండలంలోని నేమకల్లు అంజన్నకు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి మూలవిరాట్‌ను పట్టువస్త్రాలు, పుష్పాలతో శోభాయమానంగా అలకరించారు. ప్రధాన అర్చకుడు అనిల్‌కుమార్‌స్వామి ఆధ్వర్యంలో పురోహితులు వేకువజాము నుంచే స్వామికి కుంకుమార్చన, పంచామృతాభిషేకం, ఆకుపూజ, విశేష వెండి తమలపాకు అలంకరణ, అర్చనలు, అభిషేకాలు చేశారు. వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

కల్వర్టు మరమ్మతు చేయించండి


అంతరగంగ దగ్గర కల్వర్టు కుంగిపోయిన దృశ్యం

కూడేరు: కూడేరు –అంతరగంగ గ్రామాల మధ్య రోడ్డుపై ఏర్పాటు చేసిన కల్వర్టు దెబ్బతిని ఒకవైపు కుంగిపోయింది. ఈ రోడ్డు మీదుగానే అంతరగంగ, ఇప్పేరు, పి.నాగిరెడ్డి, కలగళ్ల, మరుట్ల1, 2, 3 కాలనీల గ్రామాలకు వెళ్లాల్సి ఉంటుంది. ఆయా గ్రామాల నుంచి ప్రజలు పని నిమిత్తం మండల కేంద్రం, జిల్లా కేంద్రానికి నిత్యం తిరుగుంటారు. వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది. దీంతో కల్వర్టు మరోవైపు కుంగిపోయే ప్రమాదముంది. అదే జరిగితే వాహనాల రాకపోకలు పూర్తిగా స్తంభించి పోతాయి. సంబంధిత అధికారులు స్పందించి కల్వర్టు మరమ్మతు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

పంచాయతీ బోరుకు అడ్డగింత


గోనబావి గ్రామంలో పంచాయతీ బోరు వద్దకు వెళ్లకుండా కంప వేసిన దృశ్యం

గుమ్మఘట్ట: గ్రామ ప్రజల దాహార్తిని తీర్చడానికి పదిహేను సంవత్సరాల క్రితం వేసిన బోరుబావి చుట్టూ ఓ వ్యక్తి కంపలు వేసి ఎవరూ వెళ్లకుండా అడ్డుకుంటున్నాడు. వివరాల్లోకి వెళితే.. గోనబావి గ్రామ సమీపంలోని చెరువు వద్ద ప్రభుత్వ భూమిలో పదిహేను సంవత్సరాల క్రితం గ్రామస్తుల దాహార్తిని తీర్చడానికి ప్రభుత్వ నిధులతో బోరుబావిని తవ్వించారు. సంవృద్ధిగా నీరు పడడంతో అప్పటి నుంచి గ్రామస్తులకు నిరంతరాయంగా తాగు నీరు అందిస్తున్నారు. అయితే గ్రామానికి చెందిన వడ్డే మాంతేష్ అను వ్యక్తి మోటార్ వద్దకు ఎవ్వరూ వెళ్లరాదని , మోటార్ ఆన్ చేయరాదని హుకుం జారీ చేస్తు హంగామా సృష్టిస్తు కంపచెట్లను అడ్డంగా వేశారని గ్రామస్తులు వాపోయారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావాలని ఇలాంటి కుట్ర పన్నుతున్నట్లు గ్రామస్తులు, సర్పంచ్ రాజేష్ మండిపడుతున్నారు. అధికారులు స్పందించి అతడిపై కఠిన చర్యలు చేపట్టి తాగునీటి సరాఫరాకు ఇబ్బందులు లేకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.


సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న మంత్రి ఉషశ్రీచరణ్


మంత్రులు, అధికారులతో కలసి అగ్రి టెస్టింగ్ ల్యాబ్ ప్రారంభిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి


సీఎం సభకు ఉత్సాహంగా తరలివస్తున్న దివ్యాంగుడు


సీఎం జగన్‌కు అభివాదం చేస్తున్న మహిళలు


జగన్ కాన్వాయ్ బాటలో పూల వర్షం కురిపిస్తున్న జనం

హోరెత్తిన జగన్ నినాదం

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటన విజయవంతమైంది. మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతిని పురస్కరించుకుని కళ్యాణదుర్గంలో శనివారం రాష్ట్ర స్థాయి రైతు దినోత్సవం నిర్వహించారు. ఖరీఫ్–2022లో పంటలు నష్టపోయిన రైతన్నలకు డాక్టర్ వైఎస్సార్ ఉచిత పంటల బీమా పథకం కింద పరిహారం సీఎం విడుదల చేశారు. జిల్లాలోని అన్ని మండలాల నుంచి ప్రజలు, మహిళలు, రైతులు భారీగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జై జగన్, జోహార్ వైఎస్సార్ నినాదాలతో సభ హోరెత్తింది.

–కళ్యాణదుర్గం


సీఎం జగన్ రాక కోసం ఎదురుచూస్తున్న అభిమానులు, ప్రజలు


చెట్టెక్కిన అభిమానం


ఇళ్లు, హోర్డింగ్‌లపై నుంచి సీఎంకు అభివాదం చేస్తున్న అభిమానులు

జన హృదయ నేతకు జేజేలు


వజ్రకరూరు: కొనకొండ్లలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి


రాయదుర్గం: డి హీరేహాళ్‌లో మహానేత విగ్రహానికి నివాళులర్పిస్తున్న పార్టీ నాయకులు


రాయదుర్గం రూరల్: వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


గుమ్మఘట్ట: భూపసముద్రంలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

- ఊరూవాడా పండుగలా వైఎస్సార్ జయంతి వేడుకలు
- కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టిన పార్టీశ్రేణులు

రాయదుర్గం: జన హృదయనేత, రైతు బాంధవుడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని వైఎస్సార్‌సీపీ నాయకులు కొనియాడారు. శనివారం వైఎస్సార్ జయంతిని పురష్కరించుకుని రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల్లోని ఊరూవాడా పండుగలా వేడుకలు నిర్వహించారు. మహానేత విగ్రహాలకు క్షీరాభిషేకాలు నిర్వహించారు. పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని పార్టీ నాయకులు మాట్లాడారు.. రైతుల అభ్యున్నతి కోసం అప్పట్లో ఆహర్నిశలు శ్రమించిన ఏకైక వ్యక్తి వైఎస్సార్ అని గుర్తుచేశారు. ఆ మహనీయుడి జన్మదినాన్ని రైతు దినోత్సవంగా జరుపుకోవడం హర్షనీయమన్నారు. రాజన్న ఆశయాలు ఒక్క జగనన్నతోనే సాధ్యమని కొనియాడారు.

రాయదుర్గం/రాయదుర్గం రూరల్/గుమ్మఘట్ట: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా మండలంలోని 74 ఉడేగోళం వైఎస్సార్ క్రాస్ వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్సీపీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి అన్నారు..,నాయకులు ఆనందరెడ్డి, పలువురి రాము, పవన్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని మెచ్చిరి, టి.వీరాపురం , వేపరాల క్రాస్, బొమ్మక్కపల్లి గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాలకు క్షీరాభిషేకం చేపట్టారు.అలాగే గుమ్మఘట్ట మండల వ్యాప్తంగా గ్రామాల్లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని వైఎస్సార్‌సీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు.

కణేకల్లు: పట్టణంలో వైఎస్సార్ జయంతి వేడుకలను శనివారం వైఎస్సార్‌సీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, జెడ్పీ మాజీ సభ్యుడు పాటిల్ నాగిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆలూరు చిక్కణ్ణ, పట్టణ కన్వీనర్ టి.కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బొమ్మనహాళ్: మండలంలోని బొమ్మనహాళ్, గోనేహాళ్, గోవిందవాడ గ్రామాల్లోని వైఎస్సార్ విగ్రహాలకు క్షీరాభిషేకం చేసి నివాళుల్పరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఈశ్వరరెడ్డి, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, లోకేష్, వెంటాక్షిపతిరెడ్డి, కందేపల్లి రమేష్, జి.ఎం నాయుడు, పోటో బసవరాజు, జయరామ్‌రెడ్డి, డాక్టర్ బసప్ప, ముక్కన్న, మారుతి, నాగరాజుతదితరులు పాల్గొన్నారు.

చిరస్మణీయుడు వైఎస్సాఆర్

ఉరవకొండ: దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల హృదయాల్లో దివగంత మహనేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చెరగని ముద్ర వేశారని వైఎస్సార్‌సీపీ పంచాయతీ రాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు బసవరాజు అన్నారు. శనివారం వైఎస్సార్ జయంతి వేడుకలు పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. క్లాక్‌టవర్ వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహనికి పూలమాల వేసిన అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు.

కూడేరు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి వేడుకలను కూడేరులో శనివారం ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నేతలు ఘనంగా నిర్వహించారు కార్యక్రమంలో ఎంపీపీ నారాయణ రెడ్డి, నేతలు దేవేంద్ర, బైరెడ్డి రామచంద్రారెడ్డి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

బెళుగుప్ప: బెళుగుప్ప, బెళుగుప్ప తండా, నక్కలపల్లి, రామసాగరం గ్రామాల్లోని వైఎస్సార్ విగ్రహాలకు నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ శ్రీనివాస్, బెళుగుప్ప సహకార అధ్యక్షుడు శివలింగప్ప, మార్కెట్‌యార్డు మాజీ ఉపాధ్యక్షుడు పాటిల్ నాగిరెడ్డి, మాజీ సర్పంచ్ రామేశ్వరరెడ్డి, ఎంపీటీసీ వరలక్ష్మి, నాయకులు పూలప్రసాద్, కరుణాకర్, పాతన్న, తిప్పేస్వామి, బాబురెడ్డి, నరసింహారెడ్డి, రాము, బీమన్న తదితరులు పాల్గొన్నారు.

వజ్రకరూరు: ప్రజల హృదయాల్లో చిరస్మరనీయుడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ అని ఎమ్మెల్సీ వై .శివరామిరెడ్డి కొనియాడారు. శనివారం మండలంలోని కొనకొండ్లలో వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహి ంచారు. ఈసందర్భంగా ఏ ర్పా టు చేసిన కార్యక్రమంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ విగ్రహానికి ఎమ్మెల్సీ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచు నంచర్ల ఇందిరమ్మ, ఎంపీటీసీలు పాపన్న, మునయ్య, ముద్దయ్య, మాజీ ఎంపీపీ రామచంద్ర, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రమణాయాదవ్, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు. అలాగే వజ్రకరూరులో సర్పంచ్ మోనాలిసా, గూళ్యపాలెంలో సర్పంచు కురుబ లక్ష్మయ్య ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు.


బొమ్మనహాళ్: వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


కూడేరు: వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ, వైఎస్సార్‌సీపీ నేతలు


ఉరవకొండ: వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న పార్టీ నాయకులు


బెళుగుప్ప: వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

మరపురాని మహానేత వైఎస్సార్


కాపు రామచంద్రా రెడ్డి, ప్రభుత్వ విప్

రాయదుర్గం: మరపురాని మహానేత వైఎస్సార్ అని రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి కొనియాడారు. శనివారం వైఎస్సార్ జయంతిని పురష్కరించుకుని విప్ విలేకరులతో మాట్లాడారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ జయంతిని రైతు దినోత్సవంగా జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఆయన భౌతికంగా మన మధ్యలేక పోయినా ప్రజల గుండెల్లో ఉన్నారన్నారు. ఉచిత విద్యుత్ ఫైల్‌పై తొలి సంతకం చేసి రైతాంగాన్ని ఆదుకున్న చరిత్ర వైఎస్సార్‌కే దక్కిందన్నారు. వ్యవసాయ రంగానికి పెద్దపీట వేసిన మహానుబావుడు వైఎస్సార్ అని గుర్తుచేశారు.

రైతులందరికీ కృతజ్ఞతలు

కళ్యాణదుర్గంలో నిర్వహించిన రైతు దినోత్సవ కార్యక్రమంలో పాల్గొనేందుకు ముఖ్య అతిథిగా తరలివచ్చిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కి జేజేలు పలికేందుకు రాయదుర్గం నుంచి వేలాదిగా తరలివచ్చిన రైతాంగానికి విప్ కాపు రామచంద్రారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే సభ వేదిక నుంచే రాయదుర్గం కు సంబంధించి రూ.36 కోట్ల పంటల బీమా మొత్తం విడుదల చేయడం సంతోషానిచ్చిందన్నారు. ఊపిరి ఉన్నంత వరకు రైతులంతా సీఎం జగన్‌కు రుణపడి ఉంటారన్నారు. రైతులతో పాటు పార్టీ శ్రేణులు, యువత పెద్ద ఎత్తున తరలివచ్చిన వారందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

స్టడీ మెటీరియల్ వితరణ

కుందుర్పి: స్థానిక ఎస్కే చారిటబుల్ ట్రస్టు నిర్వహిస్తున్న విలువల బడులకు సంబంధించి తూముకుంటకు చెందిన అశ్వర్థనారాయణ శనివారం విద్యార్థులకు స్టడీమెటీయల్‌తో పాటు బ్లాక్ బోర్డులను వితరణ చేశారు.ఈసందర్భంగా ట్రస్టు వ్యవస్థాపకుడు ఎస్‌కే లెనిన్‌బాబు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 20 గ్రామాల్లో విలువల బడులు నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులకు క్రమశిక్షణ, నైతికవిలువలు, వ్యక్తిత్వ వికాసం అలవర్చుకునేందుకు బడులు దోహదపడతాయన్నారు. ఈ సందర్భంగా దాతను అభినందించారు. కార్యక్రమంలో సభ్యులు లక్ష్మణమూర్తి, సరస్వతి, బొమ్మలింగ, రఘువీరా, అంబుజ, కుట్టు శిక్షణ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

సీఎం అభివాదం.. జనం కేరింతలు


హెలిప్యాడ్ వద్ద సీఎం వైఎస్ జగన్‌ను చూసేందుకు బారులు తీరిన ప్రజలు


హెలికాప్టర్‌లో బయలుదేరేముందు అభివాదం చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

కళ్యాణదుర్గం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అభిమానులు, జనం కేరింతల నడుమ ఇడుపులపాయకు పయనమయ్యారు. కళ్యాణదుర్గంలో శనివారం రాష్ట్రస్థాయి వైఎస్సార్ రైతు దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. 2022 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన పంటల బీమా పరిహారం పంపిణీ చేసే కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. కార్యక్రమం ముగించుకుని హెలిప్యాడ్‌కు చేరుకున్న ముఖ్యమంత్రికి రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి కేవీ ఉషశ్రీచరణ్, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, ఎంపీలు తలారి రంగయ్య, గోరంట్ల మాధవ్, ఎమ్మెల్సీలు వై.శివరామిరెడ్డి, మంగమ్మ, ఎమ్మెల్యేలు అనంత వెంకట్రామిరెడ్డి, తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, జొన్నల గడ్డ పద్మావతి, వై.వెంకట్రామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, కలెక్టర్ గౌతమి, జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, రాష్ట్ర నాటక అకాడమీ చైర్‌పర్సన్ హరిత, ఏడీసీసీ బ్యాంక్ చైర్‌పర్సన్ లిఖిత, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్‌పర్సన్ కాపు భారతి, మున్సిపల్ వైస్ చైర్మన్ జయం ఫణి, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు ఎల్ఎం మోహన్‌రెడ్డి, బోయ తిప్పేస్వామి, సర్పంచులు, స్థానిక ప్రజాప్రతినిధులు సీఎంకు ఘనంగా వీడ్కోలు పలికారు. మధ్యాహ్నం 3.30 గంటలకు సీఎం వైఎస్ జగన్ కళ్యాణదుర్గం హెలిప్యాడ్ నుంచి ఇడుపులపాయకు బయలుదేరారు. సభాస్థలం నుంచి హెలిప్యాడ్ వరకూ రోడ్డుకిరువైపులా ఉన్న ప్రజలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభివాదం చేయడంతో.. వారు ఉత్సాహంగా కేరింతలు కొట్టారు.

బీమా విడుదలపై హర్షం

కుందుర్పి: 2022 ఖరీఫ్‌కు సంబంధించి కళ్యాణదుర్గం నియోజకవర్గంలో 47,771మంది రైతులకు రూ.43.66 కోట్లు పంటల బీమా విడుదల చేయడం పై స్థానిక రైతు సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. వారు కుందుర్పిలో శనివారం సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతులకు పైసా ఆర్థిక భారం పడకుండా ప్రీమియం చెల్లిస్తూ వైఎస్సార్ ఉచిత పంటల బీమా పథకాన్ని ప్రవేశపెట్టి అన్నదాతల సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు తిప్పేస్వామి, అతావుల్లా, పెద్దప్పయ్య, పాలాక్షి, ఓబన్న, హనుమంతరాయుడు తదితరులు పాల్గొన్నారు.

'దుర్గం'లో సంబరాలు

- బీటీపీ భూసేకరణకు నిధులు విడుదల చేయడంపై హర్షం
- సీఎం జగన్‌కు రుణపడి ఉంటామంటున్న ఆయకట్టు రైతులు


భూసేకరణకు నిధులు ప్రకటించగానే సంతోషం వ్యక్తం చేస్తున్న విప్ కాపు రామచంద్రారెడ్డి

రాయదుర్గం: కరువు రైతుకు కల్పతరువుగా భావించే బీటీపీని సస్యశ్యామలం చేసే దిశగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అడుగులు వేశారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఆయకట్టు రైతులకు శనివారం కళ్యాణదుర్గంలో నిర్వహించిన రైతు దినోత్సవంలో ఊరటనిచ్చే ప్రకటనను సీఎం జగన్ చేశారు. ఈ కారణంగా రాయదుర్గం నియోజకవర్గంలోని గుమ్మఘట్టతో పాటు మిగిలిన నాలుగు మండలాల్లోనూ రైతులు, వైఎస్సార్‌సీపీ నాయకులు సంబరాల్లో మునిగితేలారు. బీటీపీ భూసేకరణకు అవసరమయ్యే రూ.208 కోట్లను మంజూరు చేస్తున్నట్టు సీఎం జగన్ ప్రకటించారు. దీంతో టీడీపీ హయాంలో భూములు కోల్పోయిన నిర్వాసితులందరికీ త్వరలో పరిహారం అందించేలా చర్యలు చేపట్టారు.

సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి రైతులంతా రుణపడి ఉంటారు

సుదీర్ఘ కలకు సీఎం జగన్ సాకరం పలికారని విప్ కాపు కొనియాడారు. టీడీపీ నాయకుల్లాగా మోసపూరిత వాగ్దానాలిచ్చి నట్టేట ముంచే నైజం జగన్‌కు లేదన్నారు. రైతు పక్షపాతిగా పిలవబడే సీఎం జగన్ రైతు దినోత్సవం రోజున ఆయకట్టు రైతులకు శుభవార్త చెప్పారన్నారు. భూసేకరణ నిర్వాసితులకు డబ్బులు ఇవ్వగానే బీటీపీ పనుల్లో వేగం పుంజుకుంటుందన్నారు. గత టీడీపీ పాలకులు రైతు ముసుగులో దోపిడీకి పెద్దపీట వేస్తే, రైతు సంక్షేమానికి సీఎం జగన్ కృషి చేశారన్నారు. త్వరలో ఆయకట్టు రైతులతో కలసి సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహిస్తామన్నారు.

పచ్చని చెట్ల నరికివేత

గుమ్మఘట్ట: అనంతపురానికి వెళ్లే ప్రధాన రహదారి నుంచి దేవరెడ్డిపల్లికి వెళ్లే ప్రధాన రహదారికి అనుకుని ఉన్న పచ్చని చెట్లను కొంతమంది వ్యక్తులు నేలకూల్చారు. ఎన్నో ఏళ్ల క్రితం రోడ్డు కిరువైపులా లక్షలాది రూపాయల వ్యయంతో నాటిన మొక్కలు ఎదిగి నేడు వృక్షాలుగా మారాయి. మార్గమధ్యంలో రోడ్డుపక్కన పచ్చని చెట్ల కొమ్మలను పూర్తిగా నరికివేశారు. చెట్ల కొమ్మల వల్ల ఎలాంటి ఇబ్బందులు లేకపోయినప్పటికి నరికివేయడంతో పలు గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత శాఖల అధికారుల పర్యవేక్షణ కొరవవడంతో ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని వారు వాపోయారు. ఈ విషయం పై పంచాయతీరాజ్ డీఈఈ రాంమోహన్‌రెడ్డిని వివరణ కోరగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ఇలాంటి ఘటనలు పురావృతం కాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టిప పచ్చని చెట్లను కాపాడాలని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు.